తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, జనవరి 29, 2025 | సంపుటి-1 సంచిక-48 పేజీలు - 11
The Largest Readers Local Digital



# దుర్గమ్మ మొర వినేదెవరు?

- పట్టు వస్త్రాల సమర్పణతోనే సరిపెట్టుకుంటున్న నేతలు
- మరుగున పడుతున్నమాస్టర్ ప్లాన్
- కాటేజీలు కరువు..గ్రాంటు రాదు
- ఏడాదిన్నర అవుతున్నా ఏర్పాటుకాని పాలకవర్గం
- ఏడుపాయల్లో శాశ్వత పనులకు సుస్తి
- రానున్న జాతరకు నిధుల మాటేమిటి ?
- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌పైనే ఆశలు

## సీఎం వచ్చినా .. నిధులు సున్నా



లోకాలను పాలించే అమ్మలగన్న అమ్మ వనదుర్గమ్మ...భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారమై తెలంగాణ రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతర జరిగే ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయంలో అభివృద్ధికి సుస్తి చేసింది..పాలకులు మారినా...ప్రభుత్వాలు మారినా ఏడుపాయల్లో మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారుతోంది...పాలకులు అమ్మను దర్శించుకొని కేవలం పట్టు వస్త్రాలు సమర్పించడంతోనే సరిపోతుంది..ఉమ్మడి రాష్ట్రంలో చిన్నచూపుకు గురైన ఏడుపాయల దేవాలయం స్వరాష్ట్రం ఏర్పడినా కూడా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటుంది..ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలిసారిగా ముఖ్యమంత్రి హోదాలో ఏడుపాయలకు రావడంతో నిధులు వరదలై పారుతాయని భావించారు...కానీ భక్తుల ఆశలు అడియాసలు అయ్యేలా కేవలం రూ.35 కోట్లతో రోడ్డు, డివైడర్ పనులకు మాత్రమే శంకుస్థాపనలు చేశారు. ఏడుపాయల్లో భక్తులకు శాశ్వత ఏర్పాట్లు చేసేందుకు భారీ ఎత్తున నిధులు మంజూరు చేస్తారని భావించినా ఫలితం లేకుండా పోయింది. సీఎంను ఏడుపాయలకు తీసుకురావడంలో కృతకృత్యులైన స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు నిధులు మంజూరు చేయించడంలో కూడా సక్సెస్ కావాలని భక్తులు కోరుతున్నారు..మాఘ మాసంలో జాతర నిర్వహణకు భారీ ఎత్తున నిధులు మంజూరు చేయించి, శాశ్వత ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

-(పాపన్నపేట-సిరిన్యూస్)

వివరాలు 2లో



## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

- పరీక్షా సమయానికి అనుకూలంగా బస్సు సర్వీసులు నడపాలి
- పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు
- తాగునీటి వసతి శానిటేషన్ సమస్య తలెత్తకుండా చూడాలి
- సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి వల్లూరు

5

# ప్రజల మనిషి.. నవీన్ గుప్తా!

## సొంత ఊరు రుణం తీర్చుకుంటున్న నేత

- స్వశక్తితో రాజకీయంలో గుర్తింపు
- సేవా కార్యక్రమాలతో ముందడుగు
- ప్రభుత్వ బడిని మోడల్ స్కూల్‌గా మార్చిన దాత
- పులిమామిడి నవీన్‌గుప్తాపై సిరి అందిస్తున్న స్పెషల్ ఫోకస్

3,4 లో



జన్మనిచ్చిన తల్లికి, పుట్టి పెరిగిన ఊరుకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయం. అలాంటి ఆలోచన కొందరికే సాధ్యమవుతుంది.. ఆ కోవలోకి యువనేత నవీన్ గుప్తా చేరుతారు.. పేద విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందాలన్నదే తన లక్ష్యం...ఓవైపు యువ రాజకీయ నేతగా ఎదుగుతూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ సేవే పరమావధిగా ముందుకెళ్తున్నారు.. ప్రతి వ్యక్తికి చదువు ఎంతో కీలకమని భావించిన నవీన్‌గుప్తా అసౌకర్యాలతో, సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పాఠశాలను మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దారు..నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపడచులకు పుస్తెమట్టెలు అందించి పెద్దన్నగా ముందున్నాడు.. సొంత నిధులతో కోతులు పట్టే వాహనాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో వానరాల బాధ లేకుండా చేశారు..అందరికి తలలో నాలుకలా మెదులుతూ సమాజ సేవలో ముందున్న పులిమామిడి నవీన్‌గుప్తా ప్రస్తానంపై సిరి దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం.

(శివంపేట-సిరిన్యూస్)




# పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకం



- ఉద్యోగులను మోసం చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్
- రిటైర్మెంట్ వయసు పెంచేందుకు కాంగ్రెస్ ప్రయత్నం
- చదువుకున్న నిరుద్యోగులకు నష్టం
- జిల్లాను చార్మినార్ జోన్ లో కలిపేందుకు సహకరిస్తా
- ఎంపీ రఘు నందన్ రావు

11

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ ఎన్నిక

- కమ్యూనిస్ట్ ఉద్యమంలో కీలక పాత్ర
- ఏకగ్రీవంగా ఎన్నుకున్న మహాసభ
- సంగారెడ్డిలో ముగిసిన మహాసభలు

11

## అమీన్‌పూర్‌లో హైడ్రా హల్‌చల్!

- మాజీ ఎమ్మెల్యేకు చెందిన ప్రహారీగోడ కూల్చివేత
- మళ్ళీ కూల్చివేతలు చేపట్టిన అధికారులు



11



- పట్టు వస్త్రాల సమర్పణతోనే సరిపెట్టుకుంటున్న నేతలు
- మరుగున పడుతున్నమాస్టర్ ప్లాన్
- కాటేజీలు కరువు..గ్రాంటు రాదు
- ఏడాదిన్నర అవుతున్నా ఏర్పాటుకాని పాలకవర్గం
- ఏడుపాయల్లో శాశ్వత పనులకు సుస్తి
- రానున్న జాతరకు నిధుల మాటేమిటి ?
- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌పైనే ఆశలు



# దుర్గమ్మ మొర వినేదెవరు?

## సీఎం వచ్చినా .. నిధులు సున్నా..

(పాపన్నపేట-సిరిన్యూస్)

ఉమ్మడి రాష్ట్రంలో...తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాంగ్రెస్ ప్రభుత్వంలోని సీఎం రేవంత్‌రెడ్డి ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకోవడం తొలిసారి. ముఖ్యమంత్రి స్వయంగా ఏడుపాయలకు విచ్చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ఏడుపాయలకు సీఎంను తీసుకువస్తానని హామీనిచ్చిన విషయం తెలిసిందే. మాట ఇచ్చిందే తడవుగా సీఎం రేవంత్‌రెడ్డిని ఏడుపాయలకు తీసుకువరావడంలో విజయం సాధించారు. సీఎం వస్తున్నారంటే ఏడుపాయలకు మహర్దశ పడుతుందని భావించిన భక్తులకు, ప్రజలకు నిరాశే మిగిలింది. ఆలయ అభివృద్ధికి అనుకున్న నిధులు మంజూరు చేయించడంలో విఫలం చెందారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీఎం రాక సందర్భంగా రూ.35 కోట్లతో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు ఏడుపాయల వేదికగా మారింది తప్ప దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేక నిధులు మాత్రం మంజూరు కాలేదు. కేవలం సిఆర్ఆర్ నిధులు రూ. 35 కోట్లతో ఏడుపాయల కమాన్ నుండి ఆలయం వరకు ఏడు కిలోమీటర్ల దూరంలో రెండు వరసల రహదారి, డివైడర్ ఫ్లడ్ లైట్ల ఏర్పాటుకు మంజూరు చేసిన నిధులే తప్ప ఆలయానికి వచ్చే భక్తులకు శాశ్వత సౌకర్యాలు, విడిది గృహాలు, మాస్టర్ ప్లాన్, గిరి ప్రదక్షిణ, కాటేజీలు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ, స్నానాల ఘాట్లు, మహిళలు బట్టలు మార్చుకునే గదులు, ఆలయ మంటప విస్తరణ, భక్తులకు శాశ్వత మూత్రశాలల ఏర్పట్లకు ఎలాంటి నిధులు కేటాయింపు చేయక పోవడంతో తొలిసారి ఏడుపాయలకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఎలాంటి వరాలు కురిపించక పోవడంతో భక్తుల ఆశలు అడియాశలు అయ్యాయి. ముఖ్యమంత్రి పర్యటన అనగానే ఆలయ అభివృద్ధి ఎల్లలు దాటే విధంగా నిధులు కేటాయింపు జరుగుతాయని ఆశించినా ఫలితం లేకుండా పోయింది. కేవలం అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి వెళ్లడంతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం ఏర్పాటు కలగానే మిగిలింది.

### మాఘ స్నానాలకు తాత్కాలిక ఏర్పాట్లు...

మాఘ అమావాస్య సందర్భంగా వేలాది మంది భక్తులు ఏడుపాయల్లో పుణ్య స్నానాలు ఆచరిస్తారు. స్నానాల ఘాట్‌ల ఏర్పాట్లు, షవర్లు తూతూ మంత్రంగా ఏర్పాటు చేసినా బాత్‌రూంలు, మరుగు దొడ్లు, బట్టలు మార్చుకునే ఏర్పాట్లు చేయడంలో అధికారులు విఫలం చెందారు. ఇలావుండగా సింగూరు నుండి ఈనెలలో రెండు విడతలుగా 0.35 టీఎంసీల నీరు విడుదల చేయడంతో వనదుర్గ ప్రాజెక్టులో సమృద్ధిగా నీరు చేరింది. మాఘ స్నానాలకు ఎలాంటి ఇబ్బందులు లేవని ఇరిగేషన్ అధి కారులు చెప్పారు.

### డిఎస్పి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు..

మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు మాఘ స్నానాల సందర్భంగా ఏడుపాయల దేవస్థానం పరిసరాల్లో పటిష్ట బందోబస్తు చేపడతామని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. 17 మంది ఎస్ఐలు, 33 మంది ఏఎస్ఐ/హెడ్ కానిస్టేబుళ్లు, 128 మంది కానిస్టేబుళ్లు, 41 మంది మహిళ కానిస్టేబుళ్లు, నలుగురు అత్యవసర ప్రతిస్పందన బృందం అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. భక్తులు పోలీసు సహాయం కోసం పోలీస్ క్యాంపును సంప్రదించాలని లేనిచో 100 నెంబర్ డయల్ చేయాలన్నారు.

### పాలకవర్గం ఏర్పాటు ఎన్నడో..

ఏడుపాయల దేవస్థానం పాలకవర్గం పదవీకాలం ముగిసి ఏడాదిన్నర కావస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏడుపాయల చైర్మన్‌గా బాలాగౌడ్ కొనసాగారు. పదవీకాలం ముగిసిన వెంటనే ఎన్నికలు రావడం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో నూతన పాలకవర్గం ఏర్పాటు అవుతుందని భావించినా జాప్యం జరుగుతోంది. దీంతో జాతర సమీపిస్తున్నా పాలకవర్గం లేకపోవడంతో అధికారుల పర్యవేక్షణలోనే కొనసాగనుంది. అధికారుల అవినీతికి అడ్డాగా మారిన ఏడుపాయల్లో జాతర ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిన పాలకవర్గం లేకపోవడంతో భక్తులు అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటి వరకు ఇంకా జాతరకు సంబంధించి నిధులు మంజూరు కాలేదు.






# ప్రజల మనిషి.. నవీన్ గుప్తా!

## సొంత ఊరు రుణం తీర్చుకుంటున్న నేత

జన్మనిచ్చిన తల్లికి, పుట్టి పెరిగిన ఊరుకు సేవ చేయడం ఎంతో గొప్ప విషయం. అలాంటి ఆలోచన కొందరికే సాధ్యమవుతుంది.. ఆ కోవలోకి యువనేత నవీన్ గుప్తా చేరుతారు.. పేద విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందాలన్నదే తన లక్ష్యం.. ఓవైపు యువ రాజకీయ నేతగా ఎదుగుతూనే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ సేవే పరమావధిగా ముందుకెళ్తున్నారు.. ప్రతి వ్యక్తికి చదువు ఎంతో కీలకమని భావించిన నవీన్‌గుప్తా అసౌకర్యాలతో, సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పాఠశాలను మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దారు.. నిరుపేద కుటుంబాలకు చెందిన ఆడపడచులకు పుస్తెమట్టెలు అందించి పెద్దన్నగా ముందున్నాడు..సొంత నిధులతో కోతులు పట్టే వాహనాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో వానరాల బాధ లేకుండా చేశారు.. అందరికి తలలో నాలుకలా మెదులుతూ సమాజ సేవలో ముందున్న పులిమామిడి నవీన్‌గుప్తా ప్రస్తానంపై సిరి దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం.

(శివంపేట-సిరిన్యూస్)






## స్థానిక ఎన్నికల్లో పోటీకి సై...

రానున్న స్థానిక ఎన్నికల్లో నవీన్‌గుప్తా పోటీ చేయాలని పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఒత్తిడి తీసుకొస్తున్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాలతో పేరు సంపాదించుకున్న నవీన్‌గుప్తా రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయించేందుకు ఆయన అభిమానులు ఉత్సాహం చూపుతున్నారు. ఇదే విషయాన్ని నవీన్‌గుప్తాతో సిరి ప్రతినిధి ప్రశ్నిస్తే...కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజల ఆశీస్సులు తనకు అండగా ఉన్నంతకాలం ప్రజా సేవలో దూసుకుపోతానని చెబుతున్నారు.



- స్వశక్తితో రాజకీయంలో గుర్తింపు
- సేవా కార్యక్రమాలతో ముందడుగు
- ప్రభుత్వ బడిని మోడల్ స్కూల్‌గా మార్చిన దాత
- పులిమామిడి నవీన్‌గుప్తాపై సిరి అందిస్తున్న స్పెషల్ ఫోకస్

(శివంపేట-సిరిన్యూస్) : మెదక్ జిల్లా శివంపేట గ్రామానికి చెందిన నవీన్‌గుప్తా సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారు. రాజకీయ యువనేతగా అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజాసేవే లక్ష్యంగా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారు. నవీన్‌గుప్తా తొలుత తన రాజకీయ రంగ ప్రవేశం తెలుగుదేశం పార్టీలో మొదలైంది. శివంపేట మండల తెలుగు యువత అధ్యక్షులుగా పనిచేశారు. అనంతరం నర్సాపూర్ ప్రస్తుత ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. నర్సాపూర్ నియోజకవర్గ తాలూకా యువజన ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. నవీన్ గుప్తా చేసిన సేవా కార్యక్రమాలు గుర్తించి శివంపేట గ్రామ సర్పంచ్ గా స్రవంతి నవీన్ గుప్తాకు టికెట్ ఇవ్వడం జరిగింది. 2013 స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో శివంపేట సర్పంచ్ గా గెలుపొందారు. సర్పంచ్ గా ఉన్న స్రవంతికి చేదోడు వాదోడుగా ఉంటూ మండల, గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం అందించారు. అనంతరం నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనివార్య కారణాల వల్ల 2023లో సొంత గూటిలో (కాంగ్రెస్) చేరారు. అప్పటినుండి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి నాయకత్వంలో శివంపేట్ మండల రాజకీయంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.

## ఆడపడుచులకు పెద్దన్నగా...

యువకుల్లో ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఉన్న నవీన్ గుప్తా అనునిత్యం సేవా కార్యక్రమాలు చేపడుతుంటారు. ముఖ్యంగా వివాహాధి శుభకార్యాలకు పుస్తె మెట్టెలు బహుకరిస్తూ, పేదవారికి ఆర్థికంగా సహకరిస్తూ ఆడపడుచులకు పెద్దన్నగా మారిపోయారు. ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి తోచినంత సహాయం చేస్తూ అందరి మన్ననలను అందుకుంటున్నారు. అలాగే విద్యార్థులకు గోడలనే పుస్తకాలుగా మలిచి, ప్రతి మూల ఒక సందేశంతో అక్షరాలను లిఖించారు. ఉపాధ్యాయులు బోధించడానికి బ్లాక్ బోర్డులను సైతం డిజిటల్ బోర్డుగా మలిచి జిల్లాలోనే నూతనమైన మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దారు. చిన్నప్పట్నుండి కష్టపడి పైకి వచ్చిన వ్యక్తి కావడంతో.. తన ఊరిలో ఉన్న పేద ప్రజలకు ఏదో ఒక రకంగా సహాయం చేస్తూ ఉంటారు.



## సొంత నిధులతో మోడల్ స్కూల్ గా నిర్మాణం

పుట్టి పెరిగిన ఊరికి ఏదో ఒకటి చేయాలని అందరూ అనుకుంటారు. కానీ కొందరే దానిని నెరవేర్చుతారు. అలాంటి వ్యక్తే పులిమామిడి నవీన్ గుప్తా. ఏళ్లుగా ఊరిలో ప్రభుత్వ బడికి సరైన భవనం, సదుపాయాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడటం చూసి.. సొంత ఖర్చుతో స్కూల్ కట్టించడానికి ముందుకు వచ్చాడు. అంతేనా.. చకచకా స్కూల్ నిర్మాణం కూడా పూర్తి చేశారు. సుమారు 10 లక్షల రూపాయలతో ప్రభుత్వ బడి రూపురేఖలనే మార్చివేశాడు. ఆ బడిని చూస్తే ఇది ప్రభుత్వ పాఠశాలనా..? కార్పోరేట్ పాఠశాలా? అనే సందేహం కలుగుతుంది. శివ్వంపేట గ్రామానికి మూడేళ్ల క్రితం ప్రభుత్వ ప్రైమరి పాఠశాల మంజూరు అయ్యింది. నిర్మాణం కూడా మొదలయ్యింది కానీ, సదరు కాంట్రాక్టర్ కి డబ్బులు రాకపోవడంతో ఆ నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడ్డారు.ఆ పాఠశాలను ఎవరూ పట్టించుకోకపోవడంతో విద్యార్థుల కష్టం చూసిన నవీన్ గుప్తా ముందుకు వచ్చారు. తన సొంత డబ్బులు పది లక్షల వరకు ఖర్చు చేసి, ఆ ప్రభుత్వ బడి నిర్మణాన్ని పూర్తి చేయించారు. దీనికి తోడు ప్రైవేట్ స్కూళ్లలో ఏ విధంగా అయితే విద్యార్థిని, విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉంటాయో ఆ విధంగానే ఈ ప్రభుత్వ స్కూల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకొని స్కూల్ భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు.

## సేవా కార్యక్రమాలు

తన తల్లిదండ్రులైన పులిమామిడి అంజమ్మ, మల్లేష్ గుప్త జ్ఞాపకార్థం శివంపేట మండల ప్రజలకు ఉచిత మినరల్ మంచినీటి సౌకర్యం కల్పించారు. పేదింటి ఆడపడుచులకు పుస్తె మెట్టలు అందజేశారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. శివంపేట గ్రామంలో కోతుల నివారణ కొరకు తన సొంత నిధులతో కోతులు పట్టే వాహనం ఏర్పాటు చేశారు. శివంపేట మండలంలో ఉన్న యువతకు శారీరక ఎదుగుదల కోసం వారికి వాలీబాల్, క్రికెట్ కిట్లతో పాటు జెర్సీ టీ షర్టులు అందజేయడం జరిగింది.





## స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరు పోటీ చేస్తే మిమ్మల్ని ఎందుకు గెలిపించాలి?

శివంపేట్ మండల యువతి యువకులు ఉపాధి అవకాశాలు లేక దూర ప్రాంతం నగరానికి వెళ్తున్నారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మంత్రివర్యులు కొండ సురేఖ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,పంచాయత్ రాజ్ & గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీలు మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహాయ సహకారాలతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కాలుష్య రహిత కంపెనీలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాను.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



- పరీక్షా కేంద్రాలు, ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు
- పరీక్షా సమయానికి అనుకూలంగా బస్సు సర్వీసులు నడపాలి
- తాగునీటి వసతి, శానిటేషన్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, జనవరి 28 (సిరిన్యూస్):** మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరగనున్న ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు.కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఇంటర్ పరీక్షల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం 54 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలు,ప్రాక్టికల్ పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 3 వ తేదీ నుండి జరిగే ప్రాక్టికల్ పరీక్షలు జనరల్ ఒకేషనల్ కోర్సులకు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో పరీక్షలకు 15వేల 984 మంది విద్యార్థులు, ఒకేషనల్ పరీక్షలకు 1681 మొత్తం 17665 మంది విద్యార్థులు, పరీక్షలకు హాజరవుతున్నట్లు, ద్వితీయ సంవత్సరం పరీక్షకు జనరల్ విభాగంలో 17,057,ఒకేషనల్ పరీక్షలకు 1431 మొత్తం 18488 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.పరీక్షా కేంద్రాలలో తాగునీటి సమస్య,పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు, మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్షల నిర్వహణ కోసం సివిల్స్ స్కాడ్స్ బృందం ,సిట్టింగ్ స్క్వాడ్ బృందం, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇన్విజిలేటర్లను తగినంత మందిని ఏర్పాటు చేసుకోవాలని ఇంటర్ బోర్డ్ అధికారులకు సూచించారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరా లో అంతరాయం జరగకుండా చూడాలన్నారు.పరీక్ష సమయంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పరీక్షా కేంద్రాలలో అవసరమైన మందులతో అందుబాటులో ఉండేలా తీసుకోవాలన్నారు. పరీక్షా సమయాలకు అనుగుణంగా ఆయారూట్లలో విద్యార్థుల సంఖ్యకు సరిపడా బస్సు సర్వీస్ లను నడిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3వతేదీనుండి ఫిబ్రవరి 22 వరకు జరగనున్నట్లు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు అక్రమాలు జరగకుండా అవసరమైన పటిష్ట భద్రత ఏర్పాటు చేపట్టాలని పోలీసు ఇంటర్ బోర్డు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదన కలెక్టర్ చంద్రశేఖర్ ఇంటర్మీడియట్ అధికారి గోవిందరామ్, జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి ,పోస్టల్ శాఖ సూపర్నెంట్ మురళి,ఆర్డీవో అరుణ, జిల్లాలోని వివిధ డివిజన్ల ఆర్డీవోలు, రెవెన్యూ అధికారులు,పోలీసు శాఖ,సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత



జిన్నారం,జనవరి 28 (సిరి న్యూస్) జిన్నారం మండల కాజిపల్లి గ్రామంలోని 181 సర్వే నంబర్ గల భూమిలో తహసిల్దార్ బిక్షపతి ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలను మంగళవారం కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే ఊరుకోమని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## డిసిసి అధ్యక్షునికి సన్మానం



**శివంపేట్ జనవరి 28( సిరి న్యూస్ ):** మెదక్ డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గంలో కౌడిపల్లి మండలంలోని తునికి నల్ల పోచమ్మ ఆలయానికి వచ్చిన ఆయనకు శివంపేట మండల కేంద్రమైన యువ నాయకుడు కొడకంచి శివ ప్రసాద్ గౌడ్ ఘనంగా శాలువతో సన్మానించారు. పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్, కొడకంచి నాని గౌడ్, శివ ప్రసాద్ గౌడ్ యువజన కాంగ్రెస్ నాయకులు ఫయాజ్ అనువర్ధన్ రెడ్డి,పవన్,అరుణ్ గౌడ్,ప్రదీప్ గౌడ్,మింటు,భాను పాల్గొన్నారు..

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: పూజల హరికృష్ణ



**సిద్ధిపేట, జనవరి 28 సిరి న్యూస్:** గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలంలో జేపీ తండా, పాలమాకుల, రాంపూర్ గ్రామాల్లో మంగళవారం ఎస్డీఎఫ్ నిధులతో మంజూరు అయిన నూతన బోర్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ సహకారం తో సిద్దిపేట నియోజకవర్గానికి సుమారు రూ.22కోట్ల నిధులు తీసుకొచ్చానని,నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.మండలం కాంగ్రెస్ అధ్యక్షులు తప్పట శంకర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవులపల్లి యాదగిరి, రాపోలు రాజ బహదూర్ రెడ్డి, రంగు.అశోక్ మాజీ ఎంపీటీసీ నితిన్ కుమార్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, ఎలగందుల యాదగిరి, శ్రీనివాస్,ఎండీ.ఇమ్రాన్,మల్లేశం,తిపని.రాజేశ్వర్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దు



**నారాయణఖేడ్, జనవరి 28 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవంలో భాగంగా మంగళవారం డిపో మేనేజర్ మల్లేషయ్య, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్, డీ.ఎస్.పి వెంకట్ రెడ్డి, సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఐ శ్రీశైలం, పాల్గొన్నారు.అనంతరం ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...సిబ్బంది సమయపాలన పాటించాలని అదేవిధంగా ఆర్టీసీ డ్రైవర్లు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సిబ్బందికి సూచించారు.20మంది సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ మల్లేషయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**మెదక్ ప్రతినిధి, జనవరి 28 సిరి న్యూస్:** జిల్లాలో చిన్న శంకరంపేటలోని పీహెచ్సీ ని మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతి రోజూ హాస్పిటల్ కు వస్తున్న రోగుల సంఖ్య, నెలలో ఎన్ని డెలివరీల జరిగాయని డాక్టర్ సాయి సింధూను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని కలెక్టర్ సూచించారు.

## కోహిర్ ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ బాధ్యతల స్వీకరణ



**ఝరాసంగం జనవరి 28 సిరి న్యూస్:** సంగారెడ్డి జిల్లా కోహిర్ పట్టణం నూతన మున్సిపాలిటీ గా ఏర్పడిన సందర్భంగా జహీరాబాద్ పట్టణ మున్సిపల్ కమీషనర్ గా విధుల్లో ఉన్న ఉమామహేశ్వరరావు మంగళవారం కోహిర్ పట్టణ పురపాలక ఇంఛార్జి కమీషనర్ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు.

## యూపీఎస్‌కు వ్యతిరేకంగా నిరసనలు



**హత్నూర, జనవరి 28 సిరి న్యూస్:** మండలం లోని కొన్యాల ఎంపీపీఎస్, హత్నూర పాఠశాలల్లో యూపీఎస్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ జి టి యు జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ మాట్లాడుతూభారత ప్రభుత్వం 2025 ఏప్రిల్ 1 నుండి అమలు చేయనున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులకు నిర్ధారిత పెన్షన్ హామీ ఇచ్చినట్లుగా కనిపించినా, ఇందులో పలు లోపాలు ,అవిశ్వాస అంశాలు ఉన్నాయని స్పష్టంగా అర్థమవుతోంది అని ఈ యూపీఎస్ పథకం అమలైతే ఉద్యోగుల భవిష్యత్తు ఆర్థిక భద్రతకు పెద్ద ముప్పుగా మారే అవకాశం ఉందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితిలో యుపిఎస్ కు మద్దతు తెలుపవద్దని వారు అన్నారు. కార్యక్రమంలో టిఎస్‌సిపిఎస్ఈయూ జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్ ,ఉపాధ్యాయులు రమేష్ ,లక్ష్మీ, సుమలత నిరసన తెలిపారు.

సిరి ఇంటర్వ్యూ personal touch

# స్థానిక ఎన్నికల్లో.. పోటీ చేస్తా!'

- నాపై ప్రజలకు విశ్వాసం ఉంది.. నేను కష్టపడి పని చేస్తానని నమ్ముతున్నారు..
- పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది..
- నన్ను గెలిపిస్తే మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..
- 'సిరి ప్రతినిధి'తో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ ముఖాముఖి



**ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చాను. నాయకులను, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీని బలోపేతం చేయడంలో అహర్నిశలు కష్టపడుతాను. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాను. గెలుపొందిన తరువాత చేపట్టే పనులను సైతం ముందుగానే ప్రణాళిక రూపొందించుకోవడం జరిగిందని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ తెలిపారు.**

**సిరి ప్రతినిధి: మీ రాజకీయ ప్రస్తావన ఎలా మొదలైంది?**

**పవన్ కుమార్:** స్టూడెంట్ గా ఉన్నప్పుడు నుంచే రాజకీయాలపై ఆసక్తి ఏర్పడింది. క్రమంగా రాజకీయ నాయకుల ప్రసంగాలను వినడం, పొలిటికల్ న్యూస్ చదవడం అలవాటుగా మారింది.ఈ క్రమంలో సమాజంలో గౌరవంగా బ్రతుకుతూ.. నలుగురికి సహాయపడాలని నిర్వహించుకున్నా. ఈ రోజుల్లో యువత డాక్టర్ కావాలో..ఇంజనీర్ కావాలనో, సాఫ్ట్ వేర్ ఎంప్లాయ్ కావాలనో లేదా బిజినెస్ మ్యాన్ కావాలనో అనుకుంటారు. కానీ, నేను మాత్రం చిన్నప్పటి నుండి ప్రజ నాయకుడిని కావాలని నిర్ణయించుకున్నా.. నలుగురికి సహాయపడేలా ఉండాలని, సమాజానికి సేవ చేయాలని ఫిక్స్ అయ్యా.

**సిరి ప్రతినిధి: ప్రస్తుతం ప్రభుత్వ పాలనపై మీ అభిప్రాయం ?**

**పవన్ కుమార్:** చాలా బాగుంది. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రగతి బాటలో ప్రయాణిస్తుంది. ఆరు గ్యారంటీ అమల్లో సీఎం రేవంత్ రెడ్డి తన మార్క్ పాలనను చూపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఒకే విడతలో రూ 2 లక్షల వరకు రైతు రుణ మాఫీ చేసి రికార్డు క్రియేట్ చేసింది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, వ్యవసాయానికి ఉచిత కరెంటు వంటి హామీలను నెరవేర్చింది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ అభివృద్ధి దిశలో ప్రయాణిస్తుంది . రాబోయే రోజులలో ఇంకా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతాయి.

**సిరి ప్రతినిధి: ప్రస్తుతం మీరు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు కదా.. మీ కార్యకర్తలు, మీ నాయకత్వంపై సంతృప్తికరంగా ఉన్నారా ?**

**పవన్ కుమార్:** నా నాయకత్వంపై మండల స్థాయి, జిల్లా స్థాయి నాయకులు, సీనియర్ కార్యకర్తలు సంతృప్తిగా ఉన్నారు. అన్ని విషయాలలో నాకు సహకరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అలాగే మండల స్థాయిలో అభివృద్ధి పనులకు ప్రణాళికలను సిద్ధం చేయడంలోనూ.. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలోనూ కార్యకర్తలు ముందుంటున్నారు. వచ్చే స్థానిక ఎన్నికలలో 100% కాంగ్రెస్ నాయకులే సర్పంచులు గా ఎన్నిక అయితారనే నమ్మకం ఉంది.

**సిరి ప్రతినిధి: మీ మండానికి ఇంకా చేయాలిసిన పనులు ఏమిటి?**

**పవన్ కుమార్:** గత ప్రభుత్వం నంగునూరు మండలం కేంద్రాన్ని అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించింది. మండల కేంద్రంలో మౌళిక, ఉపాధి సదుపాయాలను కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. దీంతో నంగునూరు మండలంలో ఉపాధి లేక ఇక్కడి ప్రజలు పట్టణ ప్రాంతాలకు వలస వెళుతున్నారు. కొంతమంది దినసరి కూలీలుగా సిద్దిపేట, చేర్యాల లాంటి ప్రాంతాలకు వెళ్లి పనులు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో మండలం కేంద్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేలా.. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను, ఇతర ఉపాధి మార్గాలను కల్పించే విధంగా చర్యలు తీసుకుంటాం. ఈ మేరకు పార్టీ పెద్దలతో చర్చించి.. ప్రణాళికలను సిద్ధం చేస్తాం.. మా మండల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం.

**సిరి ప్రతినిధి: వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారా, చేస్తే మీ ఎజెండా ఏమిటి?**

**పవన్ కుమార్:** వచ్చే స్థానిక ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేస్తా.. పార్టీ అవకాశమిస్తే ఖచ్చితం జడ్పీ టీసీ గానూ ఎన్నికల్లో పోటీ చేస్తాను. ప్రధానంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ గారు, కొండ సురేఖ గారు, పొన్నం ప్రభా కర్ గార్లు ఆశీస్సులు ఉన్నాయి. సిద్దిపేట నియోజకవర్గం ఇన్చార్జి సోదర సమానులు పూజల హరికృష్ణ అన్నగారి సపోర్టు ఉంది. హరికృష్ణ అన్న ప్రతి విషయంలో నన్ను వెన్నుతట్టి ప్రోత్సహిస్తారు. ఆయన నిత్యం ప్రజల క్షేమం కోసం, వారి బాగోగుల కోసం పరితపిస్తాడు. అవసరమైతే.. వారి కోసం డేరింగ్ అండ్ డ్యాషింగ్ గా నిర్ణయాలు తీసుకుంటారు. హరికృష్ణ అన్నగారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ.. వారి నాయకత్వంలో పార్టీలో సేవాలందిస్తున్నా.. అలాగే.. కాంగ్రెస్ పార్టీ పెద్దలు, జిల్లా నాయకుల మద్దతు కూడా ఉంది.

**సిరి ప్రతినిధి: మీరు రాజకీయాల్లోకి స్వతహాగా వచ్చారా? మీకు ఎవరు ఆదర్శంగా తీసుకుని వచ్చారా ?**

**పవన్ కుమార్:** నాకు రాజకీయాల్లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆదర్శం. దేశానికి సాఫ్ట్‌వేర్, టెలికమ్యూనికేషన్ రంగాలను పరిచయం చేసిన ఘనత ఆయనదే. దేశాభివృద్ధికి యువత కీలకమని గుర్తించారు. నేడు భారత దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందంటే.. ఆ రోజు రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలే కారణం.

అలాగే.. నేడు యువత రాజకీయాలపై ఆసక్తి చూపుతున్నారంటే.. భావి ప్రధాని, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కారణం, అలాగే బీఆర్ఎస్ కంచుకోట ను బద్దలగొట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన సీఎం రేవంత్ రెడ్డి గారు కూడా ఆదర్శం. అలాగే మా నాన్న (సాదుల ఆత్మరాములు) గారు నాకు రోల్ మోడల్. మా నాన్న గారు ఎన్ఎస్ యూఐ(NSUI)యూత్ కాంగ్రెస్, DCC జనరల్ సెక్రెటరీగా పార్టీకి పలు సేవలందించారు.అలాగే గతంలో ప్రభుత్వం న్యాయవాది, సీడబ్ల్యూసీ మెంబర్ గా సేవలందించారు. మా నాన్నగారి బాటలో నేను కొనసాగాలనే ఉద్దేశంతోనే ప్రస్తుతం ఎల్.ఎల్.బీ. చేస్తున్నా.. అలాగే..మా అమ్మగారు సాదులరాణి కూడా నంగునూర్ గ్రామ సర్పంచ్ గా సేవలందించారు.

## 'పది'పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణతకు

# విద్యార్థులను సన్నద్ధం చేయాలి




▪ కలెక్టర్ మను చౌదరి

**సిద్దిపేట, జనవరి 28 సిరి న్యూస్:** జిల్లాలో పదవతరగతిపరీక్షలలో 100% ఉత్తీర్ణతసాధించేలా ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో మార్చి 21 నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులకు సిద్ధం చేయడం కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లు, కేజీబీవీల ప్రత్యేక అధికారులతో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల మాదిరిగానే జిల్లా పదవ తరగతి పరీక్షలో ఈ సంవత్సరం కూడా పై భాగంలో నిలిచేలా ప్రణాళిక బద్ధంగా పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేకంగా చదివించాలని అన్నారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణకు ఇంకా నెలన్నర సమయం మాత్రమే ఉన్నందున ప్రతి ఒక్క విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థుల వెనుకబడి ఉన్న సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించి 100% ఉత్తీర్ణత తీసుకు రావాలని అన్నారు. జనవరి మొదటి వారం వరకే సిలబస్ పూర్తి అయినందున ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక సమయం కేటాయించి చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థులను ఒక ఉపాధ్యాయుడు దత్తత తీసుకొని చదివించాలని అన్నారు. విద్యార్థులు స్వేచ్ఛ చదివే అవకాశం ఇవ్వాలని, వారికి పెట్టే ఆహారం కూడా పూర్తిస్థాయిలో తినేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాల ల్లో పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ద్వారా పరీక్షకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్ష సెక్రటరీ షౌకత్ అలీ, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మయ్య, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# 100శాతం పన్నులు వసూలు చేయాలి

▪ అదనపు కలెక్టర్
అబ్దుల్ హమీద్




**సిద్దిపేట, జనవరి 28 సిరి న్యూస్:** జిల్లాలోని అన్నిమున్సిపాలిటీలలో 100% పన్నులు వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్ కమీషనర్, ఇతరసిబ్బందితో జిల్లా అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ప్రాపర్టీ టాక్స్, షాప్ రెంట్స్, ట్రేడ్ లైసెన్స్ ఫీజు, ఇతరత్రా పన్నులకు సంబంధించి 100% వసూలు చేయాలని తెలిపారు. ఫిబ్రవరి మాసం పూర్తిఅయ్యేవరకు పన్నువసూలు పూర్తిఅయ్యేలా మున్సిపల్ సిబ్బంది పనిచెయ్యాలన్నారు.. పన్ను వసూలు కోసం మెప్మా అధికారులు , ఇతర సిబ్బంది సైతం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, చేర్యాల మున్సిపల్ కమిషనర్లు నరసయ్య, రమేష్, మల్లికార్జున్, నాగేందర్, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి, సిద్దిపేట్ మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# శాస్త్రీయ భావాలపై విద్యార్థులకు అవగాహన హర్షనీయం



• జిల్లా కలెక్టర్
రాహుల్ రాజ్

మెదక్ ప్రతినిధి, జనవరి 28 సిరి న్యూస్: విద్యార్థులలో కళా నైపుణ్యం ఎంతో గొప్పదని దానిని అధ్యాపకులు వెలికితీసే దిశగా విద్యాబోధన చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం నాడు చిన్న శంకరంపేట మండలంలో మోడల్ పాఠశాలలో Edu-Fiesta విద్యా ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల చిన్న శంకరంపేట్ నందు పిల్లల్లో విద్యా, కళానైపుణ్యాలను వెలికి తీసే ప్రక్రియలో భాగంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టులు, నమూనాలను పాఠశాల ప్రాంగణంలో ప్రదర్శించారు.విద్యార్థులు కొత్త ఆలోచనలను ప్రదర్శించేందుకు, ఒకరినొకరు నేర్చుకునేందుకు ఈ ప్రాజెక్టు వేదిక అవుతుందన్నారు. పట్టుదలను పెంచుకోవాలని ఓటమికి క్రుంగి పోరాదని ఉత్తమ ఫలితాల దిశగా విద్యార్థిని విద్యార్థులు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ వాణి కుమారి, రాజ్ రెడ్డి , శ్రీ మాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాగి ఆకుపై పద్మ అవార్డు గ్రహీతల చిత్రాలు

### వినూత్నంగా గీసిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్



**నారాయణఖేడ్ జనవరి 28 (సిరి న్యూస్):** దేశంలోనే అత్యున్నత పౌర పురస్కారాలలో పద్మ అవార్డులు మూడు విభాగాలలో ప్రదానం చేయబడతాయి. పద్మవిభూషణ్, పద్మ భూషణ్ , పద్మశ్రీ. కళ, సామాజిక సేవ, ప్రజా వ్యవహారాలు, సైన్స్, ఇంజినీరింగ్, వాణిజ్యం, పరిశ్రమలు, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలు, పౌర సేవ వంటి విభిన్న రంగాలలో అత్యున్నత ప్రతిభను కలిగినవారికి ఈ అవార్డు అందిస్తారు. తెలంగాణకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత జీర్ణ కోశ వ్యాధుల నిపుణుడు డాక్టర్ దువ్వూరు నాగేశ్వర్‌రెడ్డిని ఈ ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పద్మ విభూషణ్ వరించింది. తెలుగు చలనచిత్ర రంగానికి చెందిన ప్రముఖ నటుడు, శాసన సభ్యుడు బాలకృష్ణకు పద్మభూషణ్ పురస్కారం లభించింది. తెలంగాణకు చెందిన మాదిగ రిజర్వేషన్ ఉద్యమకారుడు మందకృష్ణ మాదిగకు లభించింది . అందులో భాగంగా పద్మ అవార్డు గ్రహీతలకు వినూత్నంగా నారాయణఖేడ్ కు చెందిన లీఫ్ ఆర్టిస్ట్..గుండు శివకుమార్. ఆశ్వత్త పత్రాలపై వారి చిత్రాలను వేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**హత్నూర, జనవరి 28 సిరి న్యూస్ :**హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి బతుకుదెరువు కోసం వలస వచ్చిన భోగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి సొంత జిల్లా నెల్లూరు జిల్లా. బోగయ్య మృత దేహాన్ని తీసుకువెళ్లడానికి అంబులెన్స్ ఖర్చులకు ఆర్థికంగా లేకపోవడంతో సమాచారం అందుకున్న గమ్యం ఫౌండేషన్ చైర్మన్ సురేందర్ రెడ్డి రూ.5వేలు, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వరిగుంతం కృష్ణ రూ.3వేలు నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. ఆర్థిక పరిస్థితుల్లో నగదు రూపంలో సహాయ సహకారాలు అందించిన సురేందర్ రెడ్డి కి వరిగుంతం కృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవానికి ఆహ్వానం



**కొల్చారం, జనవరి 28 సిరి న్యూస్:** కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి. గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డికి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డికి ఈనెల 31 నుండి ఫిబ్రవరి 4వ తారీఖు వరకు. శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను నర్సాపూర్ క్యాంప్ కార్యాలయంలో గౌడ సంఘం నాయకులు. కుమ్మల యాద గౌడ్, మల్లేశం గౌడ్, గజినీ వెంకట్ గౌడ్, ఘనాపూర్ మధుసూదన్ రెడ్డిలకు అందజేశారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు



**అందోల్, జనవరి 28 సిరి న్యూస్:** అందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న 5వార్డ్,6వార్డ్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పార్టీలో చేరిన దాసరి మల్లేశం, ఎలగొరి నరేష్, కుమ్మరి అశోక్, బోయిని అశోక్, బద్రి లక్ష్మణ్ లకు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి రామగౌడ్, చాపల వెంకటేశం, నాగరత్నం గౌడ్, పూర్ర సంతోష్, రొయ్యల సత్యం పేండ గోపాల్, తాలుకా లక్ష్మణ్, రొయ్యల శేఖర్, తుడుం రాజ్ కుమార్, అదీ అశోక్, బిర్ల శంకర్, అక్కన్ పల్లి రాజు , దాసరి దుర్గేశ్, కరుణాకర్, పరిపూర్ణం పాల్గొన్నారు.

## ఎస్ఐగా పదోన్నతి పొందిన వెంకటయ్యకు సన్మానం



**సంగారెడ్డి, జనవరి 28 ( సిరి న్యూస్ ):**ఏఎస్ఐ నుండి ఎస్ఐగా పదోన్నతి పొందిన ప్యారసాని వెంకటయ్యకు సంగారెడ్డి జిల్లా మేదరి మహేంద్ర సంఘం తరపున సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి పోలీస్ శాఖ లో ఉద్యోగం పొంది గత ముప్పై తొమ్మిది ఏండ్లు గా సేవ చేస్తున్నారన్నారు. ఆయనకు ఎస్ఐగా ప్రమోషన్ రావడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమం లో మేదరి మహేంద్ర సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అంబదాస్, గౌరవ అధ్యక్షులు నందికంటి నర్సింహులు,వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తిరుపతి, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దైవకుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర, కోశాధికారి పులి రాజు, ప్రచార కార్యదర్శి లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## కౌన్సిలర్‌కు ఆత్మీయ వీడ్కోలు సభ



**అందోల్, జనవరి 28 సిరి న్యూస్:** అందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలో 10వార్డ్ కౌన్సిలర్ పట్లోళ్ల రేఖ ప్రవీణ్ ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ ఘనంగా జరిగింది.ఈసందర్భంగా రేఖా ప్రవీణ్ మాట్లాడుతూ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ సహకారంతో వార్డును అభివృద్ధి చేశానని, మున్ముందు వార్డు అభివృద్ధి కృషి చేస్తానన్నారు.

## సీఎంసహాయ నిధి పేదల పాలిట వరం

**కొల్చారం,జనవరి 28 సిరి న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరమని.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు.మంగళవారం నాడు కొల్చారంమండల పరిధిలోని 13 గ్రామాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 11 లక్షల 88 వేల రూపాయలు చెక్కులను పంపిణీ చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మల్లేశం. సీనియర్ నాయకులు. గజిని వెంకట్ గౌడ్. శేఖర్ అక్రమ్ కృష్ణ బాలరాజు మహేశ్వర్ రెడ్డి సయ్యద్ అక్రమ్పా పాల్గొన్నారు

## నాయిబ్రాహ్మణ సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

- ఆవిష్కరించిన మంత్రి దామోదర రాజనర్సింహ



**సంగారెడ్డి, జనవరి 28 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర2025 క్యాలెండర్‌ను మంగళవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు లకుడారం మాణిక్ ప్రభు నాయి మాట్లాడుతూ.. క్షౌర వృత్తిపై ఆధారపడిన నాయి బ్రాహ్మణులు నిర్వహిస్తున్న హెయిర్ సెలూన్లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ నాయి బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం పాటపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఆకాశ వేణి, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం,అధ్యక్షులు దత్తాత్రేయ, వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్ సాయినాథ్, ఉపాధ్యక్షులు రంజోల్ ప్రభు, కోశాధికారి శేఖర్, కార్యదర్శి మురారి, ఉప కోశాధికారి స్వాగత్ ప్రభు, సలహాదారులు పెంటయ్య, సత్యం, కేతకి అశోక్, కుమార్, యూత్ ,అధ్యక్షులు ఆంజనేయులు, అధ్యక్షుడు చరణ్, ప్రధాన కార్యదర్శి రాము, ముఖ్య సలహాదారులు సంగమేశ్వర్, సాయి సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్‌కు వ్యతిరేకంగా నిరసనలు




**హత్నూర జనవరి 28 సిరి న్యూస్ :** మండలం లోని కొన్యాల ఎంపీపీఎస్, హత్నూర పాఠశాలల్లో యూపీఎస్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.. ఈ సందర్భంగా ఎస్ జి టి యు జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2025 ఏప్రిల్ 1 నుండి అమలు చేయనున్న యూని ఫైడ్ పెన్షన్ స్కీమ్ ఉద్యోగులకు నిర్ధారిత పెన్షన్ హామీ ఇచ్చినట్లుగా కనిపించినా, ఇందులో పలు లోపాలు ,అవిశ్వాస అంశాలు ఉన్నాయని స్పష్టంగా అర్థమవుతోంది అని ఈ యూపీఎస్ పథకం అమలైతే ఉద్యోగుల భవిష్యత్తు ఆర్థిక భద్రతకు పెద్ద ముప్పుగా మారే అవకాశం ఉందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితిలో యుపిఎస్ కు మద్దతు తెలుపవద్దని వారు అన్నారు.యుపిఎస్ వద్దు, ఓపిఎస్ ముద్దు అంటూ పత్రాల్ని దగ్ధం చేశారు . ఈ కార్యక్రమంలో టిఎస్‌సిపిఎస్‌ఈయూ జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్ ,ఉపాధ్యాయులు రమేష్,లక్ష్మి, సుమలత నిరసన తెలిపారు.

## నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

**సంగారెడ్డి, జనవరి 28 (సిరి న్యూస్):** జమతే ఇస్లామి హింద్ ఆధ్వర్యం లోసంగారెడ్డి టీఎన్జీవోస్ భవన్ లో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం జరగనుంది.. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హమీద్ మొహమ్మద్ ఖాన్ హాజరు కానున్నారు. వై.అశోక్ కుమార్ టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, సయ్యద్ సాబెర్ అలీ స్టేటస్ ,సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు , ఆనంతయ్య రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్స్ పాల్ జమాతే ఇస్లామే హింద్ అధ్యక్షులు,హేష్మతుల్లా ఖాన్, ఎంపీ జె జిల్లా బాధ్యులు ఎంజి అన్వర్ హాజరవుతున్నారు. ఆర్. వెంకటేశ్వర్లు అధ్యక్షులు,మొయిజోద్దీన్ ప్రధాన కార్యదర్శి సద్భావన ఫోరం సంగారెడ్డి ఆధ్వర్యములో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.రౌండ్ టేబుల్ సమావేశములో మేధావులు, ఉద్యోగులు, విద్యార్థుడు,ఔత్సాహిక మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రారంభోత్సవానికి ముస్తాబైన పోచమ్మ ఆలయం






**పెద్ద శంకరంపేట, జనవరి 18 (సిరి న్యూస్):** పెద్ద శంకరంపేట పట్టణ కేంద్రంలోని ప్రియాంక కాలనీలో ఈనెల 31న జరుగునున్న పోచమ్మ దేవాలయం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ప్రియాంక కాలనీ కమిటీ విద్యుత్ దీప కాంతులతో నూతన ఆలయాన్ని సర్వాంగ సుందరంగా సిద్ధం చేశారు. గత కొన్ని నెలలుగా ప్రియాంక కాలనీ కమిటీ ఆధ్వర్యంలో దాతల ద్వారా విరాళాలను సేకరించి వేగవంతంగా ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. నిర్మాణం పూర్తవడంతో ఈ నెల 30 నుండి వేద పండితుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 30 నుండి గణపతి పూజ, పుణ్యాహవచనము, వరుణ పూజ, అఖండ దీపారాధన, నవగ్రహ పూజ, చతు షష్టి వాస్తు, క్షేత్ర పాలక సర్వ శోభద్ర, మండల దేవత పూజలు, అగ్ని ప్రతిష్టాపన, కార్యక్రమాలు నిర్వహించనున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. 31వ తేదీ శుక్రవారం నాడు యంత్ర ప్రతిష్టాపన, అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన, జరుగుతుందని చెప్పారు. 31 నాడు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుపుతున్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలను అవమానిస్తే ఊరుకోం



- పదవులు తప్ప ప్రజల మీద ప్రేమ లేదు
- ఎమ్మెల్యే సునీతారెడ్డిపై మండిపడ్డ ఆవుల రాజిరెడ్డి
- కార్యకర్తలను నట్టేట ముంచారు: ఆంజనేయులు గౌడ్
- ప్రోటోకాల్‌పై బాధ్యత లేదు: సువాసిని రెడ్డి

**నర్సాపూర్ జనవరి 28 (సిరి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా గ్రామసభలు నిర్వహించిన సందర్భంలో నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రోటోకాల్ విషయంలో గందరగోళ పరిస్థితులు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహా సిని రెడ్డి మధ్య ప్రోటోకాల్ విషయంలో రాద్ధాంతం జరిగింది. దానిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాజిరెడ్డి క్యాంప్ ఆఫీసులో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాయకులను కార్యకర్తలను అవమానిస్తే ఊరుకోమని, వీధి పోరాటాలకు సిద్ధమన్నారు. మీకు కేవలం లాబింగులు పదవులు తప్ప ప్రజల మీద ప్రేమ లేదన్నారు. నర్సాపూర్ నియోజకవర్గానికి మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తే నర్సాపూర్ లో మీకు పుట్టగతులు ఉండవని అసహనంతో విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు పార్టీ కార్యకర్తలను అవమానించారనీ, వారి జోలికొస్తే ఊరుకోరని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గానికి అభివృద్ధి చేసుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన చరిత్ర మీది అని విమర్శించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి మాట్లాడుతూ వెంకటాపురం గ్రామసభలో ఎమ్మెల్యే సునీతా రెడ్డి తనకు ప్రోటోకాల్ ఉందా అని విచక్షణ లేకుండా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. చెక్కులు పంపిణీ చేసే సమయంలో 6 గ్యారంటీల పథకాలు గురించి ప్రజలకు వివరిస్తున్న సమయంలో నా చేతిలోనుండి మైక్ లాగేసుకోవడం చాలా బాధ కలిగించిందనీ అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహంలో జిల్లా అదనపు కలెక్టర్ రాత్రి బస

సదాశివపేట, జనవరి 28 సిరి న్యూస్ పట్టణంలోని బిసి బాలుర వసతి గృహాన్ని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సోమవారం రాత్రి ఆకస్మిక తనిఖీ చేసి ఆహార నాణ్యతను, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, వసతి గృహ పరిసరాల్లో పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, వంటశాలలో పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పిల్లలందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వివిధ పాఠ్యాంశాలపై వారికి ఉన్న అవగాహనను వివిధ ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం విషయంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించి రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను



విద్యార్థులు సద్వినియోగం చేసుకొని శ్రద్ధగా చదవాలని సూచించారు. వసతి గృహంలోనే విద్యార్థులతో కలిసి రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జగదీష్, వార్డెన్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ల కోసమే యుపిఎస్ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



- యూపీఎస్ ప్రతులను దగ్ధం చేస్తూ నిరసన తెలిపిన ఉద్యోగులు

**నారాయణఖేడ్: జనవరి 28 (సిరి న్యూస్):** జనవరి 24న కేంద్ర ఆర్థిక శాఖ యూనిఫైడ్ పెన్షన్ విధానం యుపిఎస్‌పై జారీచేసిన నోటిఫికేషన్ ను వ్యతిరేకిస్తూ సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని వివిధశాఖల ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో, కళాశాలల్లో తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో యుపిఎస్ ప్రతులు దగ్ధం చేసి నిరసన తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ స్కూళ్లకు చెందిన ఉపాధ్యాయులు, ఆర్ డి ఓ ఆఫీస్ సిబ్బంది నిరసనలో పాల్గొని ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ వద్ద యూపీఎస్ ప్రతులను దగ్ధం చేస్తూ తీవ్ర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాంచందర్ మాట్లాడుతూ. సి పీ ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని గత దశాబ్ద కాలంగా తీవ్ర పోరాటం చేస్తుంటే ఇప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ కార్పొరేట్ శక్తులకు తలొగ్గి ఈ యుపిఎస్ విధానం తీసుకురావడం అప్రజాస్వామికమని అన్నారు. ఈ విధానాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ కూడా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి మున్నూరు అంజయ్య, జిల్లా కోశాధికారి జొన్నాడ మల్లేశం జిల్లా బాధ్యులు విజయభాస్కర్, ఫరూక్, నాగార్జునరెడ్డి, అశోక్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మార్కండేయ జయంతోత్సవానికి పులిమామిడి రాజుకు ఆహ్వానం



**సదాశివపేట, జనవరి 28 సిరి న్యూస్:** సదాశివపేట పట్టణంలోని స్థానిక ఈశ్వర మార్కండేయ దేవస్థానం, పాతకేరి నందు నెలకొనియున్న మృత్యుంజయుడు శ్రీ మార్కండేయ స్వామి జయంతోత్సవానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజుకు రావాలని ఈశ్వర మార్కండేయ దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ చిలువెరి రవి కుమార్ కరపత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాతకేరి పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలువెరి రవి కుమార్, కోశాధికారి రుమాండ్ల రాజు, ప్రచార కార్యదర్శి సోమ శంకర్ మరియు పి. ఎం. ఆర్. యువ సేన నాయకులు తాలెల్మ రాము, రాగం అనిల్, ఆనంద్, అఖిల్, నరేష్ పాల్గొన్నారు.

## జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పాఠశాల సందర్శన




**సంగారెడ్డి, జనవరి 28 ( సిరి న్యూస్ ):** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ మంగశారం సుప్రీం కోర్టు వారి ఉత్తర్యుల ప్రకారం మనోన్యాయ్ పథకం 2024 లో భాగంగా సంగారెడ్డి పట్టణం నందు గల సబిత ప్రతిభ వంతుల స్కూల్ ని సందర్శన చేయటం జరిగినది. ఈ సందర్శన లో బాగంగా జడ్జి పిల్లల చదువుల, ఆరోగ్య వివరాలు తెలుసుకొని వారికి కావాల్సిన న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు.

## పాత ఇనుపసామాను దుకాణంలో అగ్నిప్రమాదం



**నారాయణఖేడ్: జనవరి 28 (సిరి న్యూస్):** నారాయణఖేడ్‌లోని ఒక పాత ఇనుపసామాను దుకాణంలో సోమవారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. అకస్మాత్తుగా మంటలు రావడంతో దుకాణంలో సామాను దగ్ధమైంది. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలార్పారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. రూ.5లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని దుకాణం యజమాని చంద్రయ్య తెలిపారు.

## లింగ వివక్షపై అవగాహన




**నారాయణఖేడ్: జనవరి 28 (సిరి న్యూస్):** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి పడావో భేటీ బచావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా లింగ వివక్ష పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని జూకల్ శివారులో బీసీ వెల్ఫేర్ స్కూల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు ఆఫీసర్ నర్సింలు, బాలల హక్కులు మరియు చట్టాలను పోక్స్ చట్టం, నిర్భయ చట్టం, హెల్ప్ లైన్ నంబర్స్ 100,101,108,1098 గురించి,మరియు సైబర్ నేరాలు,మద్యపానం,ధూమపానం వల్ల జరిగే అనర్థాల గురించి తెలియజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ శ్రీను మాట్లాడుతు లింగ సమానత్వం,బాలురు క్రమశిక్షణ, తోటివారితో ఎలా మసులుకోవలో, మహిళలను, ఆడపిల్లలను ఎలా గౌరవించలో వివరించారు. స్టూడెంట్స్ మంచి చదువులు చదివి సమాజంలో ఉన్నతమైన వ్యక్తిత్వంగల వారుగా ఉండాలని చెప్పారు.

## విద్యుత్ ఏఈ పై ఫిర్యాదు చేసిన జర్నలిస్ట్

### బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఏఈ ఫిర్యాదు

**కొల్చారం, జనవరి 28(సిరి న్యూస్):** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్న విద్యుత్ ఏఈ ప్రశ్నించడానికి వెళ్లిన ఓ జర్నలిస్టుపై దురుసుగా ప్రవర్తించారు. కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం కొల్చారం మండల విద్యుత్ ఏఈ అహ్మద్ అలీ ఓ రైతుకు ట్రాన్స్ఫార్మర్ విషయంలో లంచం అడుగుతున్నారన్న ఆరోపణపై వివరాలు సేకరించడానికి వెళ్లిన ఓ జర్నలిస్టును ఏఈ దురుసుగా ప్రవర్తించి దాడి చేయడానికి ప్రయత్నించారని సదరు జర్నలిస్టు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే సదరు జర్నలిస్టు తనను బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని ఆరోపిస్తూ ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇరువురి ఫిర్యాదు మేరకు విచారణ జరిపి చర్యలు తీసుకుంటా మని ఆయన తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**శివంపేట్ జనవరి 28 ( సిరి న్యూస్ ):** శివంపేట్ మండల మగ్దుంపూర్ గ్రామంలో పంబాల మల్లేష్ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుకున్న ఆ కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకులు మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సోము అశోక్, గ్రామకంటి అధ్యక్షులు లక్మినారాయణ పాల్గొన్నారు.

## ప్రతిఒక్క విద్యార్థి పరీక్షలకు హాజరుకావాలి



**వెల్దుర్తి, జనవరి 28 సిరి న్యూస్:** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కళాశాలలో చదువుతున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సంబంధించిన పరీక్షలు కళాశాలలో నిర్వహించడం జరుగుతుది. పరీక్ష ఫీజు చెల్లించిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హాజరు కావాలని తెలియజేస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 30న ప్రథమ సంవత్సర విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్ష, 31న ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష ఫిబ్రవరి 1న జరుగుతుందన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



**సంగారెడ్డి, జనవరి 28 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మరియు బహుజన సంఘాల ఆధ్వర్యంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఐబి నుండి కొత్తబస్టాండ్ వరకు ర్యాలీగా బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బైండ్ల అశోక్ కుమార్, జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ పోతురాజు పవన్, బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్, బహుజన నాయకులు ఎం.అనంతయ్య, బి. నాగయ్య, ఎం. విజయరావ్,డివిఎంసి మెంబర్ కాషాపాగా ఇమ్మయ్య,గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జయపాల్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రాథోడ్ మాట్లాడుతూ బిజెపి వాళ్లు మనువాద భావజాలాన్ని పక్కన పెట్టి ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలకు కట్టుబడి పని చేయాలి తప్ప ప్రజల మెప్పు పొందిన ప్రజా ఉద్యమ నాయకులపై నోరు జారితే నాలిక కోయడానికి కూడా సిద్ధమే అని బండి సంజయ్ కి బిజెపి వాళ్లకు హెచ్చరిస్తున్నాం అని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షు లు సురేష్, టి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు వేణు గోపాల్, అంబేద్కర్ యూత్ సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పురుషోత్తం, మన్నే సాగర్ మాజీ సర్పంచ్,జిల్లా కార్యదర్శులు జోగ్యల్ల రాజు, బసవరాజ్, తలారి సురేష్, లక్ష్మణ్, ప్రభాకర్, భక్కి బాలు, పవన్, మోహన్ రాజ్, బి నగేష్,బి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**బీసీ దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో ..**


కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద బండి సంజయ్ దిష్టిబొమ్మను బీసీ దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ ను హంతకుడు అని హంతకునికి పద్మశ్రీ ఇవ్వమని చేసిన అనుచిత వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.దళిత సంఘాల నాయకులు రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఆనంతయ్య, అనంతయ్య మాట్లాడుతూ సమాజం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గద్దర్ ను అవమానించిన బండి సంజయ్ తెలంగాణా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, , జైపాల్ నాయక్,పోతు రాజు పవన్,ప్రకాష్రాథోడ్ ఇమ్మయ్య, నిజాముద్దీన్, బాబర్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో, వీడియో గ్రాఫర్లు ఐక్యతతోనే అభివృద్ధి




**సదాశివపేట జనవరి 28 ( సిరి న్యూస్):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ లు ఐక్యతతో ఉన్నప్పుడే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని సదాశివపేట ఫోటో, వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగుల విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు సంఘం సమా వేశం శ్రీకృష్ణ మందిరం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సదాశివ పేట పట్టణ , మండల గ్రామాల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ లు పాల్గొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. అందరూ ఏ కాభిప్రాయంతో ఐక్యమత్యంగా ధరలను నిర్ణయించి ఒక్కతాటిపై నడవాలని అన్నారు . ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగుల విజయకుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో కొత్త టెక్నాలజిల కెమెరాల కోసం లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. అందుకు అనుగుణంగా ధరలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఫోటోగ్రాఫర్లు మ్యారేజ్ ఈవెంట్లకు వెళ్లేటప్పు డు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు బిట్ల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి జయచింతన్, కోశాధికారి కరుణాకర్, శ్రీనివాస్,అశోక్, నరేష్, మధు, రాము, సంగమేష్, రుమాండ్ల రాజు, నాగేష్. వీరేశం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టులో హరీష్‌రావుకు ఊరట



**సిద్దిపేట, జనవరి 28 సిరి న్యూస్:** తెలంగాణ హైకోర్టు లో బీఆర్ఎస్ ముఖ్యనేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావుకు ఊరట లభించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో వచ్చే ఫిబ్రవరి 5వ తేదీ వరకు హరీష్‌రావును అరెస్ట్ చేయొద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పంజాగుట్ట పీఎస్‌లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని హైకోర్టులో హరీష్ రావు పిటిషన్ దాఖలు చేశారు. దీంతో వచ్చేనెల 5న వాదనలు వినిపిస్తామన్న పీపీ పేర్కొన్నారు.కాగా, హైదరాబాద్ పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కాంగ్రెస్ నేత జి.చక్రధర్ గౌడ్ హరీష్‌రావుపై ఫిర్యాదు చేశారు. హరీష్ రావు తన ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారని కంప్లైంట్‌లో పేర్కొన్నారు. తన ఫోన్‌తో పాటు తన కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్లను ఇంటెలిజెన్స్ విభాగం సహకారంతో ట్యాప్ చేశారని, దీని వెనుక బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న హరీష్ రావు హస్తం ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ చక్రధర్ గౌడ్ ఫిర్యాదు చేశారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదు చేసిన కేసు లో ఏ1గా హరీష్ రావు, ఏ2గా టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌ను పేర్కొన్నారు. దీంతో రాజకీయ కక్షతో తనపై ఇచ్చిన కేసు ను కొట్టివేయాలని కోరుతూ హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ ఫిర్యాదు ఆధా రంగా పోలీసులు అరెస్ట్ చేస్తే తన రాజకీయ జీవితంతోపాటు ప్రతిష్ట దెబ్బతింటా యన్నారు.

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా
# జాన్ వెస్లీ ఎన్నిక

- ఏకగ్రీవంగా ఎన్నుకున్న మహాసభ
- సంగారెడ్డిలో ముగిసిన మహాసభలు



**సంగారెడ్డి, జనవరి 28(సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు మంగళవారంతో ముగిశాయి. మహాసభల దృష్ట్యా సంగారెడ్డి పట్టణం నలుమూలల ఎర్ర జెండాలతో ఎరుపెక్కి పోయింది. ఈ సభలకు జాతీయస్థాయి నాయకులు హాజరై దిశా నిర్దేశం చేశారు. చివరి రోజు మహాసభల్లో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా అమరచింత లోని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన జాన్ వెస్లీని ఎన్నుకున్నారు. ఇలావుండగా సుదీర్ఘ కాలంగా కమ్యూనిస్టు ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన జాన్ వెస్లి పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికవడం చారిత్రాత్మకమే అవుతుంది. జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్ట సాధనలో జాన్ వెస్లీ సమరశీల పాత్ర పోషించాడు. 72 గంటల అమరణ నిరహార దీక్షలో ప్రధాన భూమిక పోషించారు. కెవిపియస్ ఉమ్మడి రాష్ట్రానికి ప్రస్తుతం తెలంగాణకు అధ్యక్షులుగా కొనసాగతున్నారు.

# పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకం

- ఉద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్, కాంగ్రెస్
- రిటైర్మెంట్ వయసు పెంచేందుకు కాంగ్రెస్ ప్రయత్నం
- చదువుకున్న నిరుద్యోగులకు నష్టం
- జిల్లాను చార్మినార్ జోన్లో కలిపేందుకు సహకరిస్తా
- టిఎన్జీవో స్టాండింగ్ కౌన్సిల్ కమిటీ సమావేశంలో ఎంపీ రఘు నందన్ రావు




**మెదక్ ప్రతినిధి, జనవరి 28 (సిరి న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఉద్యోగుల పాత్ర ఎంతో క్రియాశీలకమని మెదక్ స్థానిక ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు. మంగళవారం నాడు టిఎన్జిఓలు ఏర్పాటు చేసిన స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎంపీ రఘునందన్ రావు ముందుగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ టీఎన్జీవో అధ్యక్షులు దేవి ప్రసాద్, కలెక్టర్ రాహుల్ రాజుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి టిఎన్జీవో క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...గత ప్రభుత్వం ఇంటికో ఉద్యోగమని మభ్యపెట్టి పదవి విరమణ కాలాన్ని 57 నుండి 61 పెంచగా ప్రస్తుత ప్రభుత్వం 61నుండి 65కు పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. తద్వారా రాష్ట్రంలో చదువుకున్న యువత, నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు 30 రోజులలో పూర్తి బెనిఫిట్ లు అందించాలి కానీ రాష్ట్ర ప్రభుత్వం వారికి సకాలంలో బెనిఫిట్లు లో ఇవ్వలేకపోతుందన్నారు. ఒక సంవత్సరంలో దాదాపు 8,000 మంది రిటైర్మెంట్ అయితే వారికి దాదాపు 20 వేల కోట్లు చెల్లించాల్సి ఉంటుందని, గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా రిటైర్మెంట్ వయసును పెంచి చేతులు దులుపుకోవాలని చూస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు చెల్లించే ఇన్కమ్ టాక్స్, యుపిఎస్ సవరణల కోసం కేంద్రంతో చర్చిస్తానని హామీనివ్వడంతో పాటు మెదక్ జిల్లాను రాజన్న సిరిసిల్ల నుండి చార్మినార్ జోన్ కు మార్చేందుకు సహకరిస్తున్నారు. ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం విధంగా కృషి చేయాలని కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్జిఓ అధ్యక్షులు దొంత నరేందర్, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, మాజీ ఎన్జీవో అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు సుభాష్ చంద్ర గౌడ్, జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్లో హైడ్రా హల్ చల్!

- మాజీ ఎమ్మెల్యేకు చెందిన ప్రహరీగోడ కూల్చివేత
- మళ్ళీ కూల్చివేతలు షురూ..

**అమీన్పూర్, జనవరి 28(సిరిన్యూస్)** భూ కబ్జాలపై హైడ్రా మరోసారి కన్నెర్ర జేసింది.. నిభందనలకు విరుద్ధంగా ఓ మాజీ ఎమ్మెల్యే నిర్మించిన ప్రహారీగోడ, ఫెన్సింగ్ ను హైడ్రా అధికారులు నేలమట్టం చేశారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువు సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఫెన్సింగ్ ను హైడ్రా అధికారులు మంగళవారం కూల్చివేశారు. సర్వే నెంబర్ 193, 194, 323 లలో 24 ఎకరాల స్థలంలో నిర్మించిన ప్రహరీ గోడను పద్మావతి నగర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు గతంలో కూల్చివేశారు. అనంతరం సదరు ఫెన్సింగ్ ను మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, సిస్లా రమేష్, రోహిత్, పుల్లారెడ్డిలు తిరిగి నిర్మించారని అసోసియేషన్ వాసులు పేర్కొన్నారు. అసోసియేషన్ సభ్యులు సోమవారం ప్రజావాణిలో హైడ్రాకు ఫిర్యాదు ఇవ్వడంతో అధికారులు తిరిగి మళ్ళీ నిర్మించిన ప్రహారిగోడను చుట్టూ ఉన్న ఫెన్సింగ్ ను కూల్చి వేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు తనుజ, వెంకటేష్ మాట్లాడుతూ...గతంలో అధికారులు కూల్చిన గోడను తిరిగి నిర్మించడంతో తమకు సంబంధించిన ప్లాట్లను చేరుకోవడం ఇబ్బందికరంగా ఉందని తమ స్థలాలను కబ్జా చేయడానికి యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.



# ఉద్యమ పార్టీకి ఎమ్మెల్సీ అభ్యర్థులు లేరా?

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ ఇంటికే
### మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**మెదక్ ప్రతినిధి, జనవరి 28 సిరి న్యూస్ :** ఉద్యమ పార్టీ అని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ పార్టీకి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులు లేరా అంటూ మెదక్ ఎంపీ రఘునందన్ రావ్ ప్రశ్నించారు. మంగళవారం నాడు టీఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరణకు విచ్చేసిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడుతూ... సొంత జిల్లా అయిన మెదక్ లో గ్రాడ్యూవేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిని పెట్టుకొలేని దీనస్థితికి బీఆర్ఎస్ పార్టీ దిగజారి పోయిందన్నారు. వరంగల్ జిల్లాలో పక్క పార్టీల అభ్యర్థులను తెచ్చి 50 కోట్లు ఖర్చు పెట్టి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పెట్టారు కానీ తెలంగాణ ఉద్యమంలో పెన్డౌన్, గన్డౌన్ అని అన్నిటికి ముందున్న ఉద్యమనేత దేవి ప్రసాద్ కు ఎందుకు టికెట్ ఎందుకు ఇవ్వడం లేదంటూ ప్రశ్నించారు. అభ్యర్థుల విషయంలో ఎగిరెగిరి పడుతున్న ఆ పార్టీ యువరాజు కేటీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మే 17వ తారీకు 2001లో కరీంనగర్ గడ్డపై జై తెలంగాణ అన్న పార్టీ ఇప్పుడు అక్కడ ఎందుకు పోటీ చేస్తలేదంటూ నిలదీసారు. మెదక్ పార్లమెంటు స్థానంలో ఓడిపోయిన బిఆర్ఎస్ కు ప్రజలు సిఆర్ఎస్ ( కంపల్సరీ రిటైర్మెంట్ స్కీమ్ ) ఇచ్చారంటు సెటైర్లు వేశారు. చదువుకున్న మేధావులు అందరూ బిజెపి వైపు చూస్తున్నారని జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికలతో బీఆర్ఎస్ పార్టీ జిల్లాలనే కదు రాష్ట్రంలో కూడా లేదని తేలిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, అసెంబ్లీ ఇంచార్జ్ పంజా విజయ్, నాయిని ప్రసాద్, ఎంఎల్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.